క్లుప్తంగా

ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి అభినందన



సునితకు స్టెతస్కోప్, బుక్స్, డిటెక్షన్ బాక్స్ అందజేస్తున్న హెచ్ఎం పరిమళ దేవి

కోసిగి: మండల కేంద్రం కోసిగికు చెందిన ముకుంద కృష్ణమూర్తి, పద్మ దంపతుల కుమార్తె సునిత నీట్‌లో 494 మార్కులు సాధించి వైఎస్సార్ జిల్లా రిమ్స్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. శుక్రవారం స్థానిక బాలికల పాఠశాలలో హెచ్ఎం పరిమళ దేవి, పీడీ ఖలీల్ అహ్మద్‌ల ఆధ్వర్యంలో తండ్రి క్రిష్ణమూర్తి, విద్యార్థిని సునితను అభినందించారు. సునిత 2020లో బాలికల పాఠశాలలో 10వ తరగతి వరకు చదువుకుని ఎంబీబీఎస్ సీటు సాధించడం హర్షణీయమన్నారు. ఆ విద్యార్థిని పాఠశాల తరుపున స్టెతస్కోప్, బుక్స్, డిటెక్షన్ బాక్స్‌ను అందించి అభినందించారు.

మెడికల్ కళాశాల సాధనకు సమష్టిగా పోరాడుదాం

ఆదోని రూరల్/ఆదోని సెంట్రల్: ఆదోని అభివృద్ధికి తలమానికమైన మెడికల్ కళాశాల కోసం సమష్టి పోరాటాలు చేద్దామని సాధన కమిటీ గౌరవాధ్యక్షులుగా దేశెట్టి ప్రకాష్, యూజీసీ శ్రీనివాసులు, నూర్‌అహ్మద్, ఫయాజ్, సాధన కమిటీ కన్వీనర్ శ్రీనివాసులు, కో కన్వీనర్ దస్తగిరి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆదోని మెడికల్ కళాశాల సాధన కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ నాయకులుగా అఖండ, రమేష్, సోమశేఖర్, ఉదయ్, తిరుమలేష్‌తో పాటు కమిటీ సభ్యులుగా శ్రీనాథ్, సద్దాం, బాలు, నాగరాజ్, తిప్పన్న, వెంకటేష్, అజిత్‌గౌడ్, భాస్కర్, శ్రీనివాసులు, నూర్ ఎన్నికయ్యారు. వారు మాట్లాడుతూ ఆదోని మెడికల్ కళాశాల 60 శాతం నిర్మాణం పూర్తయ్యిందని, మిగిలిన పనులు ప్రభుత్వమే పూర్తి చేసి నిర్వహించాలని డిమాండ్ చేశారు. పీపీపీ విధానాన్ని విరమించుకోవాలన్నారు.

యువతి ఆత్మహత్య

ఆదోని అర్బన్: స్థానిక బోయగేరిలోని బావాజీ పేటకు చెందిన బోయలక్ష్మి(19) అనే యువతి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని శుక్రవారం వన్‌టౌన్ సీఐ శ్రీరామ్ తెలిపారు. బోయ సరోజమ్మ, బోయ పెద్ద అంజిని దంపతుల పెద్ద కుమార్తె బోయ లక్ష్మి శుక్రవారం ఉదయం పూజ కోసం గదిలోకి వెళ్లి తలుపులు వేసుకుని చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఎంతసేపటికీ తలుపు కొట్టినా తీయకపోవడంతో అనుమానం వచ్చి కుటుంబ సభ్యులు తలుపులు పగలగొట్టారు. లక్ష్మి ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది.

యువకుడి ఆత్మహత్యాయత్నం

ఆదోని అర్బన్: స్థానిక బోయగేరిలోని బావాజీ పేటకు చెందిన సతీష్ అనే యువకుడు శుక్రవారం రైలు కింద పడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో సతీష్ తీవ్రంగా గాయపడ్డాడు. పట్టాలపై తీవ్ర గాయాలతో ఉన్న సతీష్‌ను రైల్వే పోలీసులు ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం

కౌతాళం: కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని బంటకుంట, సుళేకేరి, రొడూరు, వీరలదిన్నె, లింగాలదిన్నె గ్రామాల్లో జెండాను ఆవిష్కరించారు. కేవీపీఎస్ మండల అధ్యక్షుడు తాయన్న, జిల్లా ఉపాధ్యక్షుడు చిన్న మారయ్య ,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లయ్య, చిన్న మారయ్య పాల్గొన్నారు.

గోనెగండ్ల : మండల కేంద్రం గోనెగండ్లలో గ్రామాల్లో కేవీపీఎస్ జెండాను కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కరుణాకర్ ఆవిష్కరించారు. సల్వాది రంగన్న, మారేష్, మద్దిలేటి శంకర్, చంటి రంగస్వామి, మద్దిలేటి పాల్గొన్నారు.

7న విజయవాడలో ధర్నా

ఆదోని సెంట్రల్: ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు ఈ నెల 7వ తేదీన విజయవాడలో ధర్నా నిర్వహించనున్నట్లు ఎస్టీయూ రాష్ట్ర సహాధ్యక్షులు నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ నాయుడు, రాష్ట్ర పురపాలక కన్వీనర్ వీరచంద్ర యాదవ్ తెలిపారు. శుక్రవారం కరప త్రాలను విడుదల చేశారు.

ఎమ్మిగనూరుటౌన్: ఫ్యాప్టో నాయకులు కరెకృష్ణ, మల్లారి భీమేష్, ఉరుకుందాచారి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ఎస్ఎంఎస్ హైస్కూల్ ఆవరణలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో కరపత్రాలను ఉపాధ్యాయులు ఆవిష్కరించారు.

దుస్తుల పంపిణీ

ఆదోని రూరల్: మండలంలోని నారాయణపురం గ్రామంలో సర్పంచ్ అల్లమ్మ గారి సరళమ్మ, అల్లమ్మ గారి పురుషోత్తంరెడ్డిలు దసరా పండగ సందర్భంగా గురువారం గ్రామ తలారులు(వీఆర్ఏ), పారిశుద్ధ్య కార్మికులకు నూతన దుస్తులను పంపిణీ చేశారు.

పండిట్‌లకు అప్‌గ్రేడేషన్ వర్తింపజేయాలి

ఆదోని సెంట్రల్: పురపాలక పాఠశాలలో పనిచేస్తున్న లాంగ్వేజ్ పండిట్‌లకు అప్‌గ్రేడేషన్ ఉత్తర్వులను వర్తింపజేయాలని ఏపీ పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య అధ్యక్షుడు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి జంగం బసవరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం భోజనం విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.



దహనమవుతున్న రావణ, కుంభకర్ణులు ,



కార్యక్రమాన్ని వీక్షిస్తున్న ప్రజలు,





ఎమ్మిగనూరులో కన్యకాపరమేశ్వరి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టా రేణుక , ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి

వైభవంగా విజయదశమి

- ముగిసిన శరన్నవరాత్రులు
- ఆకట్టుకున్న రావణ, కుంభకర్ణల దహన కార్యక్రమం
- శమీవృక్షానికి భక్తుల పూజలు

ఆదోని అర్బన్: దసరా పండగను పురస్కరించుకుని 9 రోజులపాటు దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో భక్తులు నిర్వహించారు. పదో రోజు గురువారం విజయదశమి వేడుక ఆదోని పట్టణంలో అత్యంత వైభవంగా జరిగింది. షమీ వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ క్రీడా మైదానం, ఫారెస్ట్‌లైన్ అంబాభవానీ ఆలయ ఆవరణల్లో రావణ, కుంభకర్ణల దహన కార్యక్రమాలు అట్టహాసంగా జరిగాయి. కిలిచినపేటలో అంబాభవానీ ఆలయం వద్ద, మంగరాయ ఆంజనేయ స్వామి ఆలయం నుంచి మున్సిపల్ క్రీడా మైదానం వరకు రథోత్సవం కొనసాగింది. ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ప్రముఖులు విట్టా రమేష్, మల్లప్ప, కునిగిరి నీలకంఠ, మాన్వి దేవేంద్రప్ప, విజయ్‌కృష్ణ తదితరులు మున్సిపల్ క్రీడా మైదానంలో దసరా నవరాత్రుల ఉత్సవాల సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రావణ, కుంభకర్ణ దహన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో



నందవరం మండలం జొహరాపురంలో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న భక్తులు

కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజుగౌడ్, చెన్నబసప్ప, శ్రీనివాస ఆచారి తదితరులు పాల్గొన్నారు. ఆలయాల్లో అమ్మవార్లకు వివిధ అలంకరణలు గావించగా.. ఆదోని ఇలవేల్పు శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వకు దసరా పండగను పురస్కరించుకు గురువారం డ్రై ఫ్రూట్స్‌తో అలంకరణ చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

కౌతాళం: విజయదశమి సందర్భంగా చౌడేశ్వరి ఆలయంలో వెలసిన చౌడేశ్వరిదేవి, కౌతాళం శివారు ప్రాంతంలో రొడూరు పొలిమేరలో వెలసిన ఆదిబసవేశ్వర ఆలయంలోని దుర్గాదేవి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.

కోసిగి: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో వెలసిన బీరప్ప స్వామి పల్లకోత్సవం వైభవంగా నిర్వహించారు. కందుకూరు గ్రామంలో శాంభవి దేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణల గావించి పూజలు చేశారు.

పెద్దకడబూరు : మండల కేంద్రంలో వెలసిన చౌడేశ్వరిదేవి, కాళీకాదేవి, చిన్న లక్ష్మమ్మవ్వ, పెద్ద లక్ష్మమ్మవ్వలను అలంకరించి పూజలు చేపట్టారు.



గోనెగండ్లలో అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనానికి ఊరేగింపుగా తీసుకెళ్తున్న దృశ్యం



పెద్దకడబూరులో ప్రత్యేక అలంకరణలో చౌడేశ్వరిదేవి

ఎమ్మిగనూరుటౌన్: విజయదశమి సందర్భంగా స్థానిక కన్యకాపరమేశరి ఆలయంతో పాటు వీవర్స్ కాలనీ మైదానంలో వివేకానందసంస్థ ఏర్పాటు చేసిన మండపం, తేరుబజారు, వేదగాయిత్రీ తదిత ర ఆలయాలో దుర్గామాతకు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టా రేణుక, నాయకులు బుట్టాశివ నీలకంఠలు పూజలు నిర్వహించారు. అదేవిధంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి, సతీమణి నిరుపమా రెడ్డితో పాటు యువనాయకులు ఎర్రకోట పవన్‌కళ్యాణ్‌రెడ్డి, ఎర్రకోట రాజీవ్‌రెడ్డిలు పట్టణంలోని ఆలయాల్లో పూజలు చేశారు.

గోనెగండ్ల: వీరశైవమతం పీఠాధిపతి శివయ్య స్వామి ఆధ్వర్యంలో జమ్మిచెట్టుకు పూజలు చేశారు. గోనెగండ్లలో ప్రతిష్టించిన అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి గాజులదిన్నె ప్రాజెక్టులో నిమజ్జనం చేశారు.

శేష వాహనంపై ఆది దంపతులు

నందవరం : ప్రసిద్ధ పుణ్య క్షేత్రం దక్షిణ కాశీగా పేరుగాంచిన గురజాల రామలింగేశ్వర స్వామి ఆలయంలో విజయదశమిని పురస్కరించుకొని భక్తులు స్వామి వారికి, పార్వతీ దేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం ఉత్సవ మూర్తులను పుర వీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లి భక్తులు శమీ వృక్షాన్ని పూజాలు చేపట్టారు. అలాగే సోమలగూడూరులో పెద్దమ్మవ్వ ప్రత్యేక అలంకరణలో రాజరాజ్వేశరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

మంత్రాలయం రూరల్ : మంత్రాలయంలోని మంచాలమ్మ దసరా మహోత్సవాన్ని పురస్కరించుకుని రాజరాజేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.











గురజాలలో శేషవాహనంపై ఆదిదంపతుల ఊరేగింపు,రాజరాజేశ్వరీ అలంకరణలో మంచాలమ్మ ,ఓబుళాపురంలో పూజలందుకుంటున్న మారెమ్మఅవ్వలు, కందుకూరులో శాంభవి దేవి, కౌతాళంలో కాళికాదేవి పల్లకీ మహోత్సవం

మాజీ ఎమ్మెల్యేకు సన్మానం



మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని సత్కరిస్తున్న పార్టీ సీనియర్ నాయకులు

ఎమ్మిగనూరుటౌన్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్(సీఈసీ) మెంబర్‌గా నియామకమైన మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని శుక్రవారం ఆయన నివాసంలో పార్టీ రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్తకార్యదర్శి కనకవీడు కేఆర్ లక్ష్మీకాంతరెడ్డి, గోనెగండ్ల వైస్ ఎంపీపీ వెంకట్రామిరెడ్డి, బైలుప్పల రాజగోపాల్‌రెడ్డిలు శాలువా కప్పి, పూలమాల వేసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నందవరం మండలం నాగలదిన్నె గ్రామానికి చెందిన పార్టీ నాయకులు రాజేష్ శెట్టి, మండల కోఆప్షన్‌మెంబర్ షేక్‌అహమ్మద్, రంగారెడ్డి, నాగన్న, నరసింహులు, రామాంజి, ఈరన్న, చాంద్ తదితరులు మాజీ ఎమ్మెల్యేకు శాలువా కప్పి పూలబొకే ఇచ్చి సత్కరించారు.

పార్టీ గెలుపునకు కృషి

మంత్రాలయం : వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించుకొని, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకునేందుకు అహర్నిశలు కృషి చేస్తామని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు



వై. సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డిని సన్మానిస్తున్న పురుషోత్తం రెడ్డి, నాయకులు

ఆర్. పురుషోత్తం రెడ్డి అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీలో టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డితో పాటు తనకు అవకాశం కల్పించడం ఎంతో అభినందనీయమని సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం మంత్రాలయం మండలం రాంపురం గ్రామంలో వై.సీతారామిరెడ్డితో పాటు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. కార్యక్రమంలో మంత్రాలయం , పెద్దకడబూరు మండల అధ్యక్షులు భీమారెడ్డి, రామోహన్ రెడ్డి, బూత్ కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి జిల్లా కార్యదర్శి ఈరన్న, జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి గజేంద్ర రెడ్డి, నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, జామ్ మూకయ్య జిల్లా యూత్ కార్యదర్శి శివ రామిరెడ్డి , సర్పంచ్‌లు పాల్గొన్నారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఈసీ కమిటీ సభ్యులుగా ఎంపికైన వై.సీతారామిరెడ్డిని శుక్రవారం మంత్రాలయం మండలం రాంపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు భీమారెడ్డి , 52 బసాపురం గ్రామస్తులు ఘనంగా సన్మానం చేశారు.

వైభవంగా చెన్నకేశవస్వామి ప్రభోత్సవం

- స్వామి ప్రభోత్సవంలో అపశృతి
- ఐదుగురికి స్వల్ప గాయాలు, ఒకరికి తీవ్ర గాయాలు

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని కందనాతి గ్రామంలో కొండపై వెలసిన శ్రీ చెన్నకేశవస్వామి మనుషులు మోసే ప్రభోత్సవం వేలాది మంది భక్తుల హర్షధ్వానాల మధ్య గురువారం తెల్లవారుజామున 3 నుంచి ఉదయం 10 గంటల వరకు అత్యంత వైభవంగా జరిగింది. దసరా వేడుకలు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామికి ఏవిధంగా తొమ్మిది రోజులు పూజలు చేస్తారో ఇక్కడ చెన్నకేశవస్వామికి ఆదేవిధంగా పూజలు చేయటం ఆనవాయితీ. ప్రభోత్సవానికి కందనాతి, మసీదపురం, వెంకటగిరి, మాచుమాన్ దొడ్డి గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజామున చెన్నకేశవస్వామి విగ్రహాన్ని ప్రభపై కొలువుంచి నాలుగు వైపులా నాలుగు గ్రామాల ప్రజలు ప్రభను మోశారు. కొండపై నుంచి కిందకు స్వామిని తీసుకువచ్చే ప్రయత్నంలో అవస్థలు పడ్డారు. మిద్దెలపై నుంచి పెద్ద పెద్ద తాళ్లు కట్టి విగ్రహమహోత్సవం కిందకు పడకుండా జాగ్రతలు పడినా.. మిద్దెలపైకి ప్రభ ఒరిగింది. గ్రామ పొలిమేరలోని జమ్మి చెట్టు దగ్గరకు తీసుకెళ్లి పూజలు చేసి మరలా స్వామి విగ్రహమహోత్సవాన్ని కొండ మీదికి చేర్చే సమయంలో పలుసార్లు విగ్రహమహోత్సవం పక్కకు పడింది.

ప్రభోత్సవంలో అపశృతి

విగ్రహమహోత్సవాన్ని కొండపైకి చేర్చే క్రమంలో ప్రభ పక్కకు వంగిపోవడంతో మాసుమాన్‌దొడ్డికి చెందిన వడ్డే తిమ్మప్ప, వడ్డే వీరేష్, కందనాతికి చెందిన కొరివి రవి, కెలన్న వెంకటేష్‌లకు స్వల్ప గాయాలు కాగా, వెంకటగిరి గ్రామానికి చెందిన బోయ ఈశ్వర్‌కు భుజం ఫ్యాక్చర్ కావడంతో మెరుగైన చికిత్సకోసం కర్నూలుకు తరలించారు.

ఆకట్టుకున్న యువకుల విన్యాసాలు

మండల పరిధిలోని గుడేకల్ గ్రామంలో దసరా పండగను పురస్కరించుకొని శుక్రవారం యువకులు కర్రసాము, పల్టీలు కొట్టడం, కర్రకు కుర్చీ కట్టుకొని బాలుడిని తలకిందులుగా తిప్పటం వంటి విన్యాసాలు ప్రదర్శించారు. అయితే ప్రతి సంవత్సరం చేసిన మాదిరిగా ఈసారి సాహస విన్యాసాలు చేయటానికి యువకులు ఉత్సాహం చూపలేదని గ్రామస్తులు చెబుతున్నారు. చిన్న చిన్న విన్యాసాలు చేసి సంబరం చేసుకున్నారు.



ప్రభోత్సవాన్ని కొండపైకి తీసుకెళ్తున్న నాలుగు గ్రామాల ప్రజలు, (ఇన్‌సెట్) శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి



పల్టీలు కొడుతున్న యువకులు



కర్రసాము చేస్తున్న దృశ్యం



బాలుడిని కుర్చీకి కట్టుకొని తలకిందులుగా విన్యాసం చేస్తున్న దృశ్యం

మహాత్ముడు చూపిన మార్గంలో నడవాలి

ఎమ్మిగనూరుటౌన్: మహాత్మా గాంధీ చూపిన మార్గంలోనే నడవాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ సూచించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలోగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటాలను పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులతో గాంధీ చౌక్ వద్దకు ర్యాలీగా వచ్చి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఆర్యవైశ్య సంఘ నాయకులతో పాటు పలు ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతిలో భాగంగా పూలమాల వేసి నివాళులర్పించారు.

గోనెగండ్ల : మండలకేంద్రంలో రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీఓ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ అనంతసేనా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ ఈఓ సతీష్, సర్పంచ్ హైమవతి తదితరులు పాల్గొన్నారు.

పెద్దకడబూరు : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీఓ జయరాముడు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళలర్పించారు.

మంత్రాలయం రూరల్ : మంత్రాలయంలోని రాఘవేంద్ర సర్కిల్‌లో జాతి పిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంకటేష్ శెట్టి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కోసిగి: మండల కేంద్రం కోసిగి పంచాయతీ కార్యాలయంలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మేజర్ గ్రామ సర్పంచ్ అయ్యమ్మ ఆధ్వర్యంలో గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు.



ఎమ్మిగనూరులో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి, బుట్టా శివనీలకంఠ తదితరులు

ఆదోని రూరల్: పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో గురువారం జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను డిప్యూటీ తహసీల్దార్ బాబు, ఆర్ఐ లక్ష్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆదోని సెంట్రల్: గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక నెహ్రూ పార్కులో ఉన్న గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సాయినాథ్, పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమములో మాజీ డీసీసీ ఉపాధ్యక్షులు దిలీప్ దోకా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి రావు తదితరులు పాల్గొన్నారు.

ఆదోని అర్బన్: ఆదోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం, లాల్ బహదూర్‌శాస్త్రి, మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్‌లు డాక్టర్ గోపీనాథ్, ప్రసాదరావు, అధ్యక్షులు ధర్మారెడి పాల్గొన్నారు. ఆదోని పట్టణ ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా) వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళల ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందించారు. ఆదోని పట్టణ అవోపా అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా, అవోపా



గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జడ్జీలు

సెక్రటరీ రఘు, మహిళా విభాగ అధ్యక్ష కార్యదర్శులు వంకదారు మమతాశ్రీ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆదోని రూరల్: పట్టణంలోని సబ్‌జైలులో జైలు సూపరింటెండెంట్ నజీర్‌అహ్మద్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథులుగా ఆదోని రెండవ అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ, సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను నిర్వహించారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి జీవన్‌సింగ్ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ మస్తాన్, సీనియర్ న్యాయవాదులు ఇస్మాయిల్, వీరన్ననాయుడు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

నందవరం : వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయాలని, ఎల్లవేళలా అండగా ఉంటామని ఆ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ధైర్యంగా గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. కూటమి నాయకులు ఇబ్బందులు పెడితే ధైర్యంగా ఎదుర్కోవాలని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్‌ను ఆవిష్కరించారని, తమ సమస్యలు డిజిటల్ బుక్‌లో నమోదు చేసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గడ్డం నారాయణ రెడ్డి, రాజేష్‌కుమార్ శెట్టి, హనుమంతు, సోమన్న, రాముడు, ఈరన్న శెట్టి, జాను, అదెన్న, వడ్డె వీరేష్, రామాంజీ, తిప్పన్న గౌడ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలతో ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి

పరామర్శ

మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామానికి చెందిన కేతం నాగప్ప ఇటీవల రోడ్డు ప్రమాదం గాయపడి ఆసుపత్రిలో చిక్సిత పొంది స్వగృహానికి తిరిగి వచ్చారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం నాగప్పను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటామని భరోసానిచ్చారు. షేక్ అహమ్మద్, అతఫుల్లా, రాముడు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలను బతికించుకుందాం

పెద్దకడబూరు : రోజు రోజుకు కనుమరుగవుతున్న గ్రామీణ క్రీడలను బతికించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.శామ్యూల్‌పాల్ అన్నారు. భగత్‌సింగ్, మహాత్మాగాంధీ జయంతి వారోత్సవాలలో భాగంగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుమ్మల రామన్న మాట్లాడుతూ డ్రగ్స్ అంతం.. డీవైఎఫ్ఐ పంతం అన్నారు. సమాజంలో రోజు రోజుకు పెరిగిపోతున్న మాదకద్రవ్యాలను అరికడుదాం మంచి సమాజాన్ని నిర్మిద్దామని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో



మాట్లాడుతున్న జిల్లా విద్యశాఖాధికారి ఎస్.శామ్యూల్‌పాల్

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పీఎస్ రాధాకృష్ణ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, ఎస్ఎఫ్ఐ జిల్లా క్యాదర్శి రంగప్ప, సీపీఐ మండల కార్యదర్శి తిక్కన్న, నాయకులు పాల్గొన్నారు.